# పౌలు– తిమోతి పాఠాలను ఉపయోగించడం ఎలా?

Download P-T studies freely from www.Paul-Timothy.net

**1. పౌలు – తిమోతి అధ్యయనాల విషయసూచికను ఉపయోగించి మీ సంఘం యొక్క అవసరాలకు తగిన పాఠాలను ఎన్నుకోవడం ఎలా :**

- మీ కో–ఆర్డినేటర్‌ను అడిగి పౌలు–తిమోతి పాఠాల విషయసూచిక యొక్క కాపీని తీసుకొండి.
- ఈ అధ్యయనాలు 16 అంశాలుగా విభజించబడ్డాయి. (పరిచయం కలుపుకొని) ప్రతి సహవాసం యొక్క నాయకునికి వారి సభ్యుల అవసరతలు, ఆత్మీయ పరిణితిని బట్టి ఒక అంశాలనికి చెందిన పాఠాలను కేటాయించండి.
- మొదట, ఒక సంఘానికి అవసరమైన అంశమేదో గుర్తించండి. ఉదా : ఒక కాపరి లేదా నాయకుడు తన సంఘంలో లేదా సహవాసంలో ఆరాధన విధానాన్ని మెరుగు పర్చాలని అనుకొంటే విషయసూచికలో “ఆరాధన” అన్న అంశం క్రింద ఉన్న పాఠాలను అతనికి కేటాయించండి.
- ప్రతి అంశానికి చెందిన పాఠాలను వేరుగా భద్రపరిస్తే అవసరమైనప్పుడు వాటిని వెంటనే తీసుకోవచ్చు.

**2. వివిధ పరిచర్యల కవసరమైన అంశాలలో, ప్రతి అంశంలో కొన్ని పాఠాలు కూర్చబడ్డాయి.**

- ప్రతి అంశంలోనూ కొన్ని కూర్పు (సెట్) లుంటాయి. ఉదా: ఆరాధన అనే అంశంలో, సహవాసం, ప్రభురాత్రి భోజనం, యేసు జన్మదినం, పునరుత్థాన దినం మొదలైన ప్రత్యేక దినాలను పండుగలుగా ఆచరించడం అలాగే ఆరాధనను గూర్చిన వివిధ విషయాలను గూర్చిన పాఠాల కూర్పు లుంటాయి.
- ప్రతి కూర్పులో కాపరుల కొరకు ఒక పాఠం, పిల్లల కొరకు ఒక పాఠం ఉంటాయి. రెండు పాఠాలలోనూ ఒకే విషయం వివరించబడుతుంది. అందువల్ల పిల్లలు ఆ అంశం మీద ఒక బైబిల్ కథను చెప్పడానికో లేదా నాటికగా ప్రదర్శించడానికో ముందుగానే సిద్ధపడతారు. ఆరాధన సమయంలో పెద్దల ముందు వారు దానిని ప్రదర్శిస్తారు.
- కాపరుల కొరకు ఉద్దేశించిన పాఠాలపై భాగాన “కాపరుల అధ్యయనం” అని వ్రాయబడి ఉంటుంది. పాఠానికివ్వబడిన సంఖ్యతో **'a'** అని వ్రాయబడి ఉంటుంది. ఉదా : **A1a**
- పిల్లల కొరకు ఉద్దేశించచబడిన పాఠాలపై భాగాన “పిల్లల అధ్యయనం అని ఉంటుంది. పాఠానికివ్వబడిన సంఖ్యలో **'b'** అని వ్రాయబడి ఉంటుంది. ఉదా : **A1b** అంటే **A1** అనే సంఖ్య ఒక విషయానికి గుర్తుగా ఉంటే **a** కాపరుల పాఠానికి **'b'** పిల్లల పాఠానికి గుర్తులు.
- కొన్ని అంశాలలో ఇవేగాక అదనపు పాఠాలు కూడా ఉంటాయి. ఈ పాఠాలు ఆ అంశం మీద అదనపు సమాచారాన్ని ఇస్తాయి. ఈ పాఠాల సంఖ్యతో **'c', 'd'** లేదా అనే అక్షరాలుంటాయి.
- క్రొత్త కాపరుల అధ్యయనాలు రాబోయే ఆరాధన కొరకు మరియు రాబోయే వారమంతటి కొరకు కార్యక్రమాలను రూపకల్పన చేయడానికి సహాయపడ్తాయి.

**3. ఈ అధ్యయనాలనుపయోగించి పౌలు–తిమోతి నాయకుల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించండి.**

- **శిక్షకుల కొరకు** (ట్రెయినర్స్ కొరకు) “క్రొత్త కాపరుల శిక్షణ కొరకు మార్గదర్శక సూత్రాలు” **AOf** అనే పాఠాల కూర్పును ఉపయోగించండి.
- **వేదాంతశాస్త్రం అభ్యసించే విద్యార్థుల కొరకు** “శిక్షణలో ఉన్న క్రొత్త కాపరులకు మార్గదర్శక సూత్రాలు” **AOa** అనే పాఠాలను ఉపయోగించండి.
- క్రొత్త కాపరుల అధ్యయనాలన్నింటికి పాఠాల సంఖ్య **a** తో పూర్తవుతుంది.
- **పిల్లలకు బోధించే ఉపాధ్యాయుల కొరకు** “పిల్లల ఉపాధ్యాయులకు మార్గదర్శక సూత్రాలు – **AOb** పాఠాలను వాడండి.


- పిల్లల అధ్యయనాలన్నింటికి పాఠాల సంఖ్య **'b'** తో పూర్తవుతుంది.
- **ఆరాధనను నడిపించే నాయకుల కొరకు** "ఆరాధన నడిపించే నాయకులకు మార్గదర్శక సూత్రాలు - **AOc** పాఠాన్ని ఉపయోగించండి.
- ఇతర పరిచర్యలుచేసే వారి కొరకు-"పరిచారకుల కొరకు, పరిచారకురాండ్ర కొరకు, చిన్నచిన్న గ్రూప్‌ల నాయకుల కొరకు మరియు వారమంతా వివిధ కార్యక్రమాలను నడిపించే వారి కొరకు మార్గదర్శక సూత్రాలు **aod** అనే పాఠం ఉపయోగించాలి.
- **కో-ఆర్డినేటర్‌ల కొరకు** (వీరు పౌలు-తిమోతి శిక్షణా శిబిరాలను నడిపిస్తారు) "పౌలు - తిమోతి శిక్షణా శిబిరాల చేతి పుస్తకం" ఉపయోగించాలి.

**4. అందరూ కలిసి మెలిసి ఒకరితో ఒకరు సత్సంబంధాలు కలిగి కొనసాగించే ఆరాధన కార్యక్రమాలను రూపొందించుకోవడానికి పౌలు-తిమోతి అధ్యయనాలు మీకు సహాయం చేస్తాయి.**

పిల్లలతోపాటు చాలా మంది ఒక ఇంటి వాతావరణంలో ఆరాధించగల ఒక ఆరాధన కార్యక్రమాన్ని పౌలు-తిమోతి అధ్యయనాల సహాయంతో రూపొందించండి. విశ్వాసుల మధ్య సత్సంబంధాలు గల సహవాసంలో పరిశుద్ధాత్ముడు చాలా శక్తివంతంగా పనిచేస్తాడు.

**5. పౌలు-తిమోతి అధ్యయనాలు పాకెట్ సైజులో సౌకర్యవంతగా ఉండేలా ముద్రించుకోవచ్చు.**

అందరూ సులభంగా ఉపయోగించడానికి వీలైన పద్ధతిలో, సౌకర్యవంతమైన సైజులో ఈ అధ్యయనాలను అందించండి. క్రొత్త కాపరుల అధ్యయనాలు, మరియు పిల్లల అధ్యయనాలు ఒక్క కాగితంపై వ్రాయాలి. కాగితానికి రెండు వైపులా ప్రింట్ చేయాలి. ప్రక్క పటంలో, ఒక్క కాగితాన్ని మడిస్తే నాలుగు పేజీలు ఎలా ఏర్పడతాయో చూపించ బడింది.




మీ అవసరాలపై ప్రధానంగా దృష్టినుంచి క్రొత్త పౌలు-తిమోతి అధ్యయనాలు వ్రాయవచ్చు ఒకవేళ మీకవసరమైన అధ్యయనపు అంశాలను పౌలు-తిమోతి అధ్యయనాల రచయితలకు తెలియజేస్తే, వారు మీకు తగిన పాఠాలను తయారు చేస్తారు. మీ నాయకులకు మీ అవసరాలేమిటో తెలుపండి. వారు పౌలు - తిమోతి రచయితలకు ఆ విషయం తెలియజేస్తారు.

- పౌలు-తిమోతి అధ్యయనాల జాబితా ఎప్పటికీ ముగించబడదు. ఎందుకంటే క్రొత్త అధ్యయనాలు ఎప్పటికప్పుడు కలుప బడుతుంటాయి. లేదా ఈ అధ్యయనాలలోనే మార్పు చేర్పులుండవచ్చు.
- అదనపు అధ్యయనాలు సిద్ధం కాగానే వాటిని కూడా ముద్రించడం జరుగుతుంది.

**6. పౌలు–తిమోతి అధ్యయనాలను కాపీ చేసుకొనే విషయంలోగానీ, తర్జుమాచేసే విషయంలోగానీ ఎటువంటి నిర్బంధాలు లేవు.**

- ఈ పుస్తకం మరియు అది అందించే సమాచారాన్ని ఎవరైనా ఉచితంగా కాపీ చేసుకోవచ్చు లేదా ఏదైనా ఇతర భాషలోకి అనువదించవచ్చు లేదా ఏ విధానంలోనైనా భద్రపర్చుకోవచ్చు ఉచితంగా పంచవచ్చు లేదా వెల నిర్ణయించి అమ్మవచ్చు.
- ఈ అధ్యయనాలను తయారు చేయడానికి, భద్రపర్చడానికి అమ్మడానికి లేదా పంచిపెట్టడానికి కాపీ రైట్ హక్కులు కలిగిన వారెవరూ లేరు.

Copyright 2004 © by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net